





# ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్ EVENING 6 PM

సంపుటి (Volume): 1 ✦ సంచిక (Issue): 197 ✦ Published From: నంద్యాల (Nandyal) ✦ పేజీలు 2 ✦ https:www.prajarepublic.com ✦ వెల - 1/- | శుక్రవారం 21 ఫిబ్రవరి 2025

RNI No: APTEL/2023/87888 | Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole


## ఒక్క రోజు కాలేదు..
# అప్పుడే విమర్శలా?:ఢిల్లీ సీఎం రేఖా గుప్తా

**దిల్లీలో కొత్త ప్రభుత్వం ఏర్పడి కొన్ని గంటలు కూడా కాకముందే ఆప్ నుంచి**

**విమర్శలు రావడంపై రేఖాగుప్తా ఆశ్చర్యం వ్యక్తంచేశారు.**



**దిల్లీ, ఫిబ్రవరి 21, (రిపబ్లిక్ న్యూస్):** భాజపా ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చలేదంటూ దిల్లీ మాజీ సీఎం ఆతిశీ చేసిన విమర్శలను కొత్త సీఎం రేఖా గుప్తా తిప్పికొట్టారు. "కాంగ్రెస్ 15 ఏళ్లు, ఆప్ 13 ఏళ్లు ఢిల్లీని పాలించాయి. ఇన్నేళ్లపాటు మీరేం చేశారో చూసుకోకుండా.. అధికారంలోకి వచ్చి ఒక్కరోజు కూడా కానీ మాపై విమర్శలు చేస్తారా..? మొదటిరోజే మేం క్యాబినెట్ సమావేశం జరిపాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయుష్మాన్ భారత్ యోజనను అందుబాటులోకి తీసుకువచ్చాం. దాంతో ప్రజలకు రూ.10లక్షల మేర వైద్యసహాయం అందనుంది. ఈ పథకాన్ని ఆప్ అమలు చేయలేదు. మమ్మల్ని ప్రశ్నించే హక్కు వారికి లేదు. ప్రధాని మోదీ నాయకత్వంలో దిల్లీ తన హక్కులన్నీ పొందుతుంది. ముందు మీరు మీ పార్టీ గురించి చూసుకోండి. ఎంతోమంది మీ పార్టీని వీడాలని చూస్తున్నారు. కాగ్ రిపోర్ట్ను అసెంబ్లీలో పెడితే అందరి జాతకాలు బయటపడతాయని ఆందోళన చెందుతున్నారు" అని రేఖ దుయ్యబట్టారు. దిల్లీలో మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థికసాయం అందించే పథకాన్ని మొదటి క్యాబినెట్ సమావేశంలో ఆమోదిస్తామని భాజపా హామీ ఇచ్చిందని, కానీ మొదటిరోజే దానిని ఉల్లంఘించిందని ఆతిశీ విమర్శించారు. దీనిపైనే సీఎం స్పందన వచ్చింది. నిన్న రామ్లీలా మైదానంలో భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో ఢిల్లీ 9వ ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. ప్రమాణ కార్యక్రమం ముగిసిన వెంటనే ఆమె సచివాలయానికి వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 నాటికి అర్హులైన మహిళల బ్యాంకు ఖాతాల్లో నెలవారీ ఆర్థిక సహాయం రూ.2,500 జమ చేస్తామని తెలిపారు. దిల్లీ అభివృద్ధి కోసం ఒక్కరోజు కూడా వృథా చేయకుండా శ్రమిసా-మన్నారు. పెండింగ్లో ఉన్న 14 కాగ్ రిపోర్టులను అసెంబ్లీ తొలి సమావేశాల్లోనే సభలో ప్రవేశపెడతామని చెప్పారు. ఆమె అధ్యక్షతన ఢిల్లీ సచివాలయంలో గురువారం రాత్రి 7 గంటల సమయంలో తొలి మంత్రివర్గ భేటీ జరిగింది. అనంతరం మంత్రులందరితో కలిసి యమునా ఘాట్ వద్దకు వెళ్లి హారతి నిర్వహించారు.

# మిర్చికి రూ.11,600కు పైగా మద్దతు ధర
## ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం: రామ్మోహన్ నాయుడు

ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్సింగ్ చౌహాన్ను కోరామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు.

**దిల్లీ, ఫిబ్రవరి 21, (రిపబ్లిక్ న్యూస్):** ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్సింగ్ చౌహాన్ ను కోరామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు తెలిపారు. మిర్చికి రూ.11,600 పైగా మద్దతు ధర ఇవ్వాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేశామన్నారు.



దిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కీలక సమావేశం అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. "మిర్చి ఎగుమతులు, ఏపీ మిర్చికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించే అంశంపై భేటీలో చర్చించాం. సమస్య చెప్పిన వెంటనే కేంద్ర మంత్రి శివరాజ్సింగ్ చౌహాన్ స్పందించారు. ఎగుమతిదారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. మార్కెట్ ధర, ఉత్పత్తి ఖర్చుకు మధ్య తేడా పరిశీలిస్తామన్నారు. ఏపీలో మిర్చి రైతులు కష్టాల్లో ఉన్నారని చెప్పాం. రాయలసీమ, గుంటూరు, పల్నాడు జిల్లాల మిర్చి రైతులకు లబ్ధి కలిగేలా అన్ని చర్యలు తీసుకుంటాం" అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# పోలేపల్లిలో ఎల్లమ్మ తల్లికి
## పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్

వికారాబాద్ జిల్లా పోలేపల్లిలో రేణుక ఎల్లమ్మ తల్లిని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు.

**దుద్యాల, ఫిబ్రవరి 21, (రిపబ్లిక్ న్యూస్):** వికారాబాద్ జిల్లా పోలేపల్లిలో రేణుక ఎల్లమ్మ తల్లిని తెలంగాణ సీఎం సీఎం రేవంత్ దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి చేరుకుని రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించారు.




అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు రేవంత్రెడ్డికి అమ్మవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. సీఎం వెంట మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాకాసి డేంజర్ గేమ్స్
## పబ్జి, ఫియర్ ఫైర్ గేమ్‌లతో
## ఛిద్రం అవుతున్న చిన్నారుల జీవితాలు


- గంటల తరబడి గేమ్స్ ఆడుతున్న పట్టించు కోని తల్లి దండ్రులు
- రక రకాల జబ్బులతో బాధ పడుతున్న వైనం
- చదువుమీద తగ్గిపోతున్న మక్కువ







పబ్జి, ఫియర్ ఫైర్ తో పాటు మరిన్ని రాకాసి ప్రమాధాకరమైన గేమ్ లు వేలాది మంది చిన్నారుల జీవితాలు ఛిద్రం చేస్తున్నాయి. ఈ గేమ్స్ ఆడటం వల్ల చిన్నారుల్లో మానసిక వత్తిడి పెరిగిపోయి ఆందోళనకు గురి అవుతున్నారు. స్కూల్ నుండి రాగానే గంటలు తరబడి ఈ గేములు ఆడుకుంటున్న తల్లిదండ్రులు పట్టించుకోవడం లేదు. కొంతమంది చి న్నారులు రకరకాల జబ్బులతో బాధపడుతున్నారని డాక్టర్ లు చెబుతున్నారు. మరికొంత మంది ఆసుపత్రుల్లో చేరుతున్నారు. మరి కొంతమంది చిన్నారులకు చదువుపై శ్రద్ధ తగ్గిపోతుందని పరీక్షలు కూడా సరిగా రాయలేక పోతున్నారు. తల్లిదండ్రులు ఈ విషయం మీద తగిన చర్యలు తీసుకుంటే ఈ వత్తిడి నుండి తమ పిల్లలను ఈ సమస్య నుండి బయట పడేసే అవసకాశం లేక పోలేదు. 12 ఏండ్లు వయసున్న చిన్నారులు ఎక్కువ ఈ గేమ్స్ కు బానిసలు అవుతున్నారు. ఈ ఆటలు ఆడడంలో చూపిస్తున్న శ్రద్ధ చదువుపై చూపడం లేదని తెలుస్తుంది. ఆదివారం వస్తే చాలు5 మంది గ్రూప్ గా కూర్చొని ఈ ఆటలు ఆడుతూ కేకలు వేస్తూ గంటల తిరబడి ఆడుకుంటున్నప్పటికీ తల్లిదండ్రులు వారిని కంట్రోల్ చేయడంలో సరైన నిర్ణయం తీసుకోవడం లేదని విమర్శనం వెళ్ళు వెతుతున్నాయి. ఒక ఆదివారం కాకుండా ప్రతిరోజు సాయంత్రం కాగానే చిన్నారులు యువకులు ఈ ఆటల పైనే ఎక్కువ మక్కువ చూపుతున్నారు.






### గంటల తరబడి గేమ్స్... రోగాల బారిన చిన్నారులు


గంటల తరబడి సెల్ ఫోన్ లో గేమ్స్ ఆడుతూ చిన్నారులు లేనిపోని రోగాలు కొని తెచ్చుకుంటున్నారు. తల్లిదండ్రులు తమ నిర్లక్ష్యం వల్ల వేలకు వేలు డాక్టర్లకు తగలెస్తున్నారు. తమ పిల్లల మీద ద్రుష్టి పెట్టలేక పోవడం ఇందుకు ప్రధాన కారణం. ఎక్కువ శాతం 10 ఏండ్లు నుండి 16 ఏండ్ల పిల్లల అందరి చేతుల్లో సెల్ ఫోన్ లు గంటల తరబడి ఉంటున్నాయి. ఈ విషయంలో తల్లిదండ్రులు సగం తమ పిల్లలను చెడగొడుతున్నారు. పిల్లల చేతికి సెల్ ఫోన్లు ఇవ్వకుంటే కొంత ఈ ప్రభావం కొంత తగ్గించ వచ్చు. పిల్లల ఆరోగ్యం పాడవడం కాకుండా ఉండటం కాకుండా చదువు కూడా ముందుకు సాగుతుంది.

### ప్రమాదకరమైన రీల్స్, చాటింగులు



సామాజిక మాధ్యమాలు చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వయసుల వారిని ప్రభావితం చేస్తున్నాయని మేధావి వర్గం భావిస్తుంది. ముఖ్యంగా యువకులు తమ విలువైన సమ-యాన్ని వృథా చేస్తూ ఎందుకు పనికిరాని ప్రమాదకరమైన వీడియో గేమ్స్, రీల్స్, చాటింగులతో జేజేతుల ఆరోగ్యాన్ని బుర్రను పాడు చేసుకుంటున్నారు. పనికి రాని బెట్టింగులు, లోన్ యాప్లతో ప్రమాదంలో చిక్కుకుంటున్నారు. ఒక్కక్క సారి ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారు. ఇంతటి ప్రమాదమైన యాపులు సెల్ ఫోన్ నుండి తొలగిచాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. యువకులే కాకుండా పిల్లలు కూడా ఈ ఉచ్చు లో పడి కొట్టుమిట్టాడుతున్నారు.

### మానసిక శరీరక సమస్యలు



సామాజిక మాధ్యమాలు రెండు వైపుల అవి చిన్నారుల్లో విజ్ఞానాన్ని సృజనాత్మకతను పెంపొందించడానికి దోహద పడతాయి. సవ్యంగా వినియోగించకపోతే మానసిక శారీరక సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అంతే కాకుండా డిజిటల్ మోసాలకు గురు కావాల్సి వస్తుంది. చూసినప్పుడు సోషల్ మీడియా అధిక శాతం దుర్వినియోగమే అవుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. వాటిని నియంత్రించేందుకు చాలా దేశాలు గతంలో అనేక ప్రయత్నాలు చేసినా పెద్దగా లాభం లేకపోయింది. 2022లో ఫ్రాన్స్ ప్రభుత్వం 15 ఏళ్ల లోపల పిల్లలు తమ్మ తల్లిదండ్రులు లేకుండా సామాజిక మాధ్యలను వాడటాన్ని నిషేధించింది. కానీ ఏది పూర్తి సా-ధ్యిలో అమలు కాలేదు. కొద్ది స్థాయిలో మాత్రమే అయితే ప్రజలు అడ్డదారిలో వినియోగించేందుకు పాలు పడుతున్నారు. అడ్డదార్లను వెతుకుతుకు తున్నారు. సోషల్ మీడియాలు వినియోగించేందుకు 13 ఏళ్ల వయసు ఉండాలంటూ నార్వే ప్రభుత్వం నిబంధన వినించింది. ఆ తర్వాత అక్కడ జరిగిన సర్వే లో దాన్ని ఎవరూ పాటించడం లేదని తేలిపోయింది. పైగా ఇక్కడ ఇంటర్నెట్ వినియోగిస్తున్న వారిలో 70 శాతం మంది 11 ఏళ్ల లోపు వయసు ఉన్న వారే అని తెలుస్తుంది. పిల్లలు రాత్రి 10:30 నుంచి ఉదయం 6:00 వరకు ఇంటర్నెట్ వినియోగించకూడదని ఆంక్షలు విధించారు.ఇది కూడా బూడిదలో పోసిన పన్నీరు బాగా మారింది.

**పి.నజీర్ అహమ్మద్ కర్నూలు బ్యూరో**



### ప్రభుత్వాలు తగిన చర్య తీసుకోవాలి



పిల్లలు సోషల్ మీడియా వినియోగించకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. చాలామంది పిల్లలు గంటల తరబడి ఫోన్ చూస్తూ సామాజిక మాధ్యమాలకు బానిసరావుతున్నారు. ఇటువంటి చర్లను అడ్డుగట్ట వేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికీ పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదు. కేంద్ర ప్రభుత్వం 2020 సంవత్సరం జూన్ మాసంలో టిక్టాక్ తో సహా 58 అప్లికేషన్ లను నిసేదించినప్పటికీ తగిన ఫలితాలు కనిపించడం లేదు. ఆ తర్వాత కూడా 118 చైనా యాపులను కూడా నిషేధించింది. చాలా మంది చిన్నారులు ఈ సెల్ ఫోన్లకు బానిసలుగా మారుతున్నారు. చిన్నారులు తమ విలువైన సమయాన్ని దాదాపు రోజుకు మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు గేమ్స్ ఆడుతూ గడిపేస్తున్నారు.


### సామాజిక మాధ్యమాలను నిషేధించడం తేలిక అయిన పని కాదు

సామాజిక మాధ్యమాలు చిన్నారులు వినియోగించ కుండా నిషేదించడం అంత తేలిక అయిన పనికాదు. ఇది అమలు చేయాలంటే సాంకేతికపరమైన మౌలిక సౌకర్యాలు అవసరమవుతాయి. ఇంటర్నెట్ వినియోగించడంలో వయసు ధ్రువీకరణ పక్కాగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి. గ్రామీణ ప్రాంతాలు ఎక్కువగా ఉన్న భారత వటువంటి దేశాల్లో అటువంటి నిర్ణయాలు తీసుకోవడానికి అమలు చేయడానికి చాలా సమయం పడుతుందని తెలుస్తుంది. అంతవ-రకు ఈ సమస్య మరింత పెద్దది కాకుండా ఉండాలంటే తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలి. పిల్లలు సామాజిక మాధ్యమాల్లో ఏం చేస్తున్నారు. అనే దానిపై వారు దృష్టి పెట్టాల్సి ప్రభుత్వం పాఠ్య పుస్తకాల్లో ప్రణాళికలు డిజిటల్ రూపంలో చోటు ఇవ్వాలి. సోషల్ మీడియా వల్ల కలిగే లాభ నష్టాలు మంచి చెడులగురించి పాఠ్యాంశాల ద్వారా పిల్లలకు వివరించాలి.


printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## చరిత్రలో నేటి ప్రత్యేకత

- **2000:** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం
- **1894:** ప్రసిద్ధ శాస్త్రవేత్త శాంతిస్వరూప్ భట్నాగర్ జననం (మ.1955).
- **1907:** తమిళ సినీ, రంగస్థల నటుడు ఎం.ఆర్.రాధా జననం.
- **1909:** సైన్సు రచయిత, శాస్త్రవేత్త వసంతరావు వెంకటరావు జననం.
- **1941:** కెనడాకు చెందిన వైద్యుడు, వైద్య శాస్త్రవేత్త, ఇన్సులిన్ సహ ఆవిష్కర్త, నోబెల్ బహుమతి గ్రహీత ఫ్రెడరిక్ బాంటింగ్ మరణం. (చిత్రంలో)
- **1945:** భారత క్రికెట్ క్రీడాకారుడు సుధీర్ నాయక్ జననం.
- **1951:** తెలుగు రచయిత, శాస్త్రవేత్త దేవరాజు మహారాజు జననం.
- **1965:** వెస్టిండీస్ కు చెందిన మాజీ క్రికెట్ క్రీడాకారుడు కీత్ ఆథర్టన్ జననం.
- **1971:** తెలుగు రంగస్థల నటుడు స్థానం నరసింహారావు మరణం (జ.1902).
- **2013:** హైదరాబాద్ లోని దిల్‌షుఖ్ నగర్ ప్రాంతంలో వరుస పేలుళ్ళు., 12 మంది మృతి.


మాతృభాషా దినోత్సవం


శాంతిస్వరూప్ భట్నాగర్



ఎం.ఆర్.రాధా


వసంతరావు వెంకటరావు


ఫ్రెడరిక్ బాంటింగ్


సుధీర్ నాయక్


దేవరాజు మహారాజు



కీత్ ఆథర్టన్


నరసింహారావు


హైదరాబాద్

## చిరంజీవి మాట.. నాకెంతో ఆనందాన్ని ఇచ్చింది : సందీప్ కిషన్

'మజాకా'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు నటుడు సందీప్ కిషన్. ఓ సినిమా విషయంలో చిరంజీవి మాట తనకెంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.



'మజాకా'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు నటుడు సందీప్ కిషన్. మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ఇది విడుదల కానుంది. ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సందీప్ కిషన్ పలు విశేషాలు పంచుకున్నారు. కెరీర్లో తాను ఎన్నో ఎత్తుపల్లాలు చూశానని అన్నారు. ప్రస్తుతం మంచి ప్రాజెక్టు చేస్తున్నానని తెలిపారు. "ఎవరి సపోర్ట్ లేకుండా నేను ఇండస్ట్రీలోకి వచ్చాను. కెరీర్ పరంగా ఎత్తుపల్లాలు చూశాను. 'ఒక్క అమ్మాయి తప్ప' సినిమా ముందు వరకూ ఎంతోమంది దర్శక, నిర్మాతలు తమ కథలను నాతో పంచుకునేవారు. కథలపై నాకొక మంచి జడ్జిమెంట్ ఉంటుందని వారు నమ్మేవారు. కానీ ఆ తర్వాత పరిస్థితి మారిపోయింది. నా సినిమాలు వరుస పరాజయాలు అందుకోవడంతో నా జడ్జిమెంట్ సరైనది కాదని వారు భావించారు. కెరీర్లో వరుస అపజయాలు, రిలేషన్ షిప్ బ్రేకప్.. జీవితంలో ఏం జరుగుతుందో అర్థంకాక ఎంతో బాధపడ్డా. రోజుకు అరకిలో ఐస్క్రీమ్, చాక్లెట్స్ తినేశా. నా బరువు 97 కిలోలకు చేరింది. ఆ సమయంలో నా స్నేహితుడు రూ. కోటి ఇస్తే 'నిను వీడని నీడను నేనే' చేసి రూ.6 కోట్లు రాబట్టా. అక్కడినుంచి జాగ్రత్తగా కథలు ఎంచుకుంటూ కష్టపడుతున్నా" అని సందీప్ కిషన్ అన్నారు. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ తనయుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా తెరకెక్కిస్తోన్న చిత్రంలో యాక్ట్ చేయడంపై మాట్లాడుతూ.. "ఆ సినిమా చిత్రీకరణ మొదలుపెట్టామంతే. వరుస ప్రాజెక్ట్ వల్ల నా డేట్స్ సంద్దుబాటు చేయడం వీలుపడలేదు. త్వరలోనే ఆ సెట్లోకి అడుగుపెడతా. 'మజాకా' షూట్ సమయంలో ఓసారి అనుకోకుండా అగ్ర కథానాయకుడు చిరంజీవిని కలిశాను. మా మధ్య మంచి అనుబంధం ఉంది. 'మజాకా' కథ చేస్తున్నందుకు నన్ను మెచ్చుకున్నారు. ఈ కథ తనకెంతో నచ్చిందని.. తాను చేయలేకపోయినందుకు బాధపడ్డానని తెలిపారు. 'సంజయ్ నువ్వు సినిమా చేస్తున్నావని తెలిసింది. ఒక తెలుగు హీరోతో వాళ్లు సినిమా చేయాలనుకుంటున్నారంటే మనం గర్వపడాల్సిన విషయం' అన్నారు. ఆ మాట నాకెంతో ఆనందాన్ని ఇచ్చింది. నేను ఆ విధమైన ప్రశంసలనే అందరి నుంచి కోరుకుంటున్నా" అని చెప్పారు.

## 'నో కిస్.. నో ఇంటిమేట్ సీన్స్' పాలసీ పెట్టుకోవడానికి కారణమదే: నటుడు

'మార్కో'తో ఇటీవల విజయాన్ని అందుకున్నారు నటుడు ఉన్ని ముకుందన్. రొమాంటిక్ ప్రేమ కథా చిత్రాల్లో నటించకపోవడంపై ఆయన స్పందించారు.



'మార్కో'తో ఇటీవల విజయాన్ని అందుకున్నారు మలయాళ నటుడు ఉన్ని ముకుందన్. పూర్తిస్థాయి కుటుంబ కథా చిత్రాల్లో నటించడమే తనకు ఇష్టమని తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. తన సినిమాలను అన్ని వయసుల వారు వీక్షించాలనేది ముఖ్య ఉద్దేశమన్నారు. ఆ కారణంతోనే దర్శక నిర్మాతలు ఎంత ఒత్తిడి తెచ్చినా.. తాను కొన్నింటిని ఎప్పటికీ అంగీకరించనని స్పష్టం చేశారు. "సినిమాల్లోకి అడుగుపెట్టిన సమయంలోనే.. ముద్దు, ఇంటిమేట్ సీన్స్కు దూరంగా ఉండాలనే పాలసీ పెట్టుకున్నా. ఇప్పటివరకూ నటించిన అన్ని సినిమాల్లోనూ దానిని పాటించా. ప్రేక్షకులందరూ కలిసి కూర్చొని చూసేలా నా సినిమాలు ఉండాలి. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నా. అలాంటి సీన్లలో నటించాలని ఎంతోమంది దర్శక నిర్మాతలు నాపై ఒత్తిడి తీసుకువచ్చారు. వేరే హీరోల సినిమాలను ఉదాహరణగా చూపిస్తూ మీరూ చేయొచ్చుగా అని అడుగుతుంటారు. ఒక జంట మధ్య రొమాన్స్ చూపించాలనుకుంటే.. ముద్దులు పెట్టుకోవడం ఒక్కటే మార్గం కాదనేది నా భావన. నా తోటి హీరోలు అలాంటి సన్నివేశాల్లో నటించడాన్ని నేను ఏమాత్రం తప్పుపట్టను. నేను అలాంటి వాటిల్లో నటించను. ఇది నాకు నేనుగా పెట్టుకున్నా పాలసీ" అని ఉన్ని ముకుందన్ చెప్పారు. మలయాళంలో నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న ఉన్ని ముకుందన్ 'జనతా గ్యారేజ్, 'భాగమతి', 'ఖిలాడి', 'యశోద' వంటి తెలుగు సినిమాల్లోనూ యాక్ట్ చేశారు. ఆయన నటించిన 'మార్కో' బాక్సాఫీస్ వద్ద విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం ఓటీటీలోనూ అందుబాటులో ఉంది. ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'గెట్ సెట్ బేబీ' తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

రిపబ్లిక్ సినిమా CINEMA

## ధనుష్ మేకింగ్ స్టైల్ పై కీర్తిసురేశ్ ప్రశంసలు

హీరో ధనుష్ దర్శకత్వంలో తెరకెక్కిన సరికొత్త చిత్రం 'నిలువుకు ఎన్మేల్ ఎన్నడి కోబమ్'. శుక్రవారం ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రాన్ని నటి కీర్తి సురేశ్ వీక్షించారు.



హీరో ధనుష్ మేనల్లుడు పవిష్ నారాయణ్ నటుడిగా ఎంట్రీ ఇచ్చిన చిత్రం 'నిలవుకు ఎన్మేల్ ఎన్నడి కోబమ్'. ధనుష్ దర్శకత్వంలో ఇది తెరకెక్కింది. అనిఖ సురేంద్రన్, ప్రియాప్రకాశ్ వారియర్, మాథ్యూ థామస్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. శుక్రవారం ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకువచ్చింది. తాజాగా దీనిని నటి కీర్తిసురేశ్ వీక్షించారు. ఈ సినిమా తనకెంతో నచ్చిందని సోషల్మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. ధనుష్ మేకింగ్ స్టైల్ను ఆమె మెచ్చుకున్నారు. "ఇప్పుడే ఈ చిత్రాన్ని వీక్షించాను. సినిమా చాలా కొత్తగా, చూడచక్కగా ఉంది. ధనుష్.. మీ డైరెక్షన్లో మరో విభిన్నమైన కథను సృష్టించారు. మీ మేకింగ్ స్టైల్ నాకెంతో నచ్చింది. ఇంతమంది నటీనటులను స్క్రీన్పై చూడటం ఎంతో సంతోషంగా ఉంది. పవిష్.. హావభావాలు, వాయిస్, యాక్షన్ ఇలా ప్రతి విషయంలో నువ్వు ధనుష్ని గుర్తుచేశావు. అద్భుతమైన చిత్రంతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టావు. మాథ్యూ థామస్.. నీ పాత్ర ప్రేక్షకులకు ఎంతగానో గుర్తుండిపోతుంది. ప్రియాంకా మోహన్.. నీ డ్యాన్స్ అదిరింది. టీమ్ అందరికీ అభినందనలు" అని ఆమె రాసుకొచ్చారు. ఇదే చిత్రం తెలుగులో 'జాబిలమ్మ నీకు అంత కోపమా' అనే పేరుతో విడుదలైంది. రొమాంటిక్ కామెడీ కథతో దీనిని సిద్ధం చేశారు. 'రాయన్' తర్వాత ధనుష్ దర్శకత్వం వహించిన చిత్రమిదే కావడంతో ప్రమోషన్స్ సమయంలోనే ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది.

## ఓటీటీలోకి కంగనా రనౌత్ 'ఎమర్జెన్సీ'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే..?

కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఎమర్జెన్సీ'. త్వరలో ఇది ఓటీటీలో అందుబాటులోకి రానుంది.



కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఎమర్జెన్సీ'. పలుమార్లు వాయిదా పడుతూ వచ్చిన ఈ చిత్రం జనవరి 17న థియేటర్లలో విడుదలై బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలకే పరిమితమైంది. త్వరలో ఇది ఓటీటీ వేదికగా ప్రేక్షకులకు అందుబాటులో ఉండనుందని కంగన తాజాగా ప్రకటించారు. ఇన్నా వేదికగా 'ఎమర్జెన్సీ' ఓటీటీ రిలీజ్ డేట్ను ప్రకటించారు. నెటిక్స్ వేదికగా మార్చి 17 నుంచి ఇది స్ట్రీమింగ్ కానుందని తెలిపారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ జీవితాన్ని ఆధారంగా చేసుకొని 'ఎమర్జెన్సీ' చిత్రాన్ని రూపొందించారు. అత్యవసర పరిస్థితి ప్రకటించిన సందర్భాన్ని ఆధారంగా చేసుకొని దీనిని సిద్ధం చేశారు. ఇందిరాగాంధీగా కంగనా నటించగా.. జయప్రకాశ్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, అటల్ బిహారీ వాజ్ పేయీగా శ్రేయాస్ తల్పడే నటించారు. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. రూ.60 కోట్లతో దీనిని రూపొందించగా.. రూ.21 కోట్లు మాత్రమే ఈ సినిమా రాబట్టినట్లు అంచనా.

రిపబ్లిక్ స్పోర్ట్స్ SPORTS

## గిల్ సెంచరీ కోసం కేఎల్ త్యాగం.. హార్దిక్ పై నెట్టింట ట్రోలింగ్

స్టార్ ఆల్రౌండర్ హార్దిక్ పాండ్య ఇప్పుడు నెట్టింట చర్చనీయాంశంగా మారాడు. దానికి కారణం శుభ్మన్ గిల్ సెంచరీ చేసేందుకు కేఎల్ రాహుల్ త్యాగం చేయడమే. అదేంటో తెలుసుకుందాం.

ఛాంపియన్స్ ట్రోఫీలో భారత ఓపెనర్ శుభ్మన్ గిల్ సెంచరీ సాధించాడు. బంగ్లాదేశ్ పై లక్ష్య ఛేదనలో శతకం నమోదు చేశాడు. అటువైపు క్రీజ్లో కేఎల్ రాహుల్ (41) కూడా విలువైన పరుగులు సాధించాడు. ఆఖర్లో గిల్ సెంచరీ కోసం రాహుల్ తన దూకుడును తగ్గించుకొని హాఫ్ సెంచరీని త్యాగం చేశాడు. అంతకుముందు వన్డే ప్రపంచకప్ 2023లోనూ కోహ్లి కోసం కేఎల్ నెమ్మదిగా ఆడాడు. దీంతో గతంలో హార్దిక్పాండ్య వ్యవహరించిన తీరును నెట్టింట అభిమానులు గుర్తుచేస్తూ ట్రోలింగ్ మొదలుపెట్టారు.



ఒకవేళ ఇదే స్థానంలో హార్దిక్ కనుక ఉండుంటే పరిస్థితి విభిన్నంగా ఉండేదని కామెంట్లు చేశారు. కేఎల్ ఈ మ్యాచ్లో ఔటైతే ఆ తర్వాత బ్యాటింగ్కు హార్దిక్ వచ్చేవాడు. అతడైతే అవతలి బ్యాటర్ గురించి అస్సలు పట్టించుకోడని కొందరు వ్యాఖ్యానించారు. అలా అనడానికి కారణం వెల్లడించారు. రెండేళ్ల కిందట (2023లో) వెస్టిండీస్తో జరిగిన టీ20 మ్యాచ్లో భారత్ విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ 159 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన టీమిండియా ఆడుతూ పాడుతూ 17.5 ఓవర్లలోనే టార్గెట్ను పూర్తి చేసింది. సూర్యకుమార్ యాదవ్ (83) హాఫ్ సెంచరీ సాధించగా.. తిలక్ వర్మ (49ి), హార్దిక్ పాండ్య (20ి) జట్టును గెలిపించారు. ఇక్కడే తిలక్ వర్మ హాఫ్ సెంచరీ కాకుండా పాండ్య సిక్స్ తో ఇన్నింగ్స్ను ముగించడం అభిమానులను తీవ్ర ఆశ్చర్యానికి గురిచేసింది. అదే విమర్శలకూ దారితీసింది. ఇంకా రెండు ఓవర్ల ఆట మిగిలి ఉండగానే.. ఆఖర్లో సిక్స్ కొట్టాల్సిన అవసరం లేదనే కామెంట్లు వచ్చాయి. మరోవైపు తిలక్ వర్మ హాఫ్ సెంచరీ మైలురాయి ముంగిట ఉన్నాడనేది కూడా లేకుండా హార్దిక్ సిక్స్ కొట్టడం సరైంది కాదనే వాదనా మొదలైంది. చివరి బంతికి సిక్స్ అవసరమైతే కొట్టినా ఫర్వాలేదు కానీ.. ఇంకా బంతులు మిగిలి ఉన్నప్పుడు స్ట్రైకింగ్ ఇస్తే బాగుండేదన్న అభిప్రాయమూ వ్యక్తమైంది.

## ఇంటి చిట్కాలు

### నిమ్మ చెట్లకి ఎక్కువగా కాయలు కాయాలంటే ఏం చేయాలి, ఎలాంటి టిప్స్ ఫాలో అవ్వాలి

నిమ్మకాయలు.. సీజన్‌తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ వీటిని వాడతారు. అందుకోసమే ఇంట్లోనే ఈ చెట్లని పెంచుతారు. ఈ చెట్లని పెంచేటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే ఎక్కువగా నిమ్మకాయలు కాస్తాయి. అవేంటంటే



ఆహారానికి రుచి పెంచాలన్నా, అలసిన శరీరానికి రీఫ్రెష్‌మెంట్ ఫీల్ కావాలన్నా, ఆరోగ్యాన్ని కాపాడాలన్నా, బరువు తగ్గించాలన్నా.. ముందు వరుసలో ఉండేవాటిలో నిమ్మకాయలు కూడా ఉన్నాయి. వీటిని మనం ఎలా అయినా వాడతాం. ఇంట్లో నిమ్మకాయలు ఉంటే జ్యూస్‌లు చేసి వాడతాం. ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో కలిపి తాగుతాం. నిమ్మ పులిహోర చేస్తాం, నిమ్మతో ఎన్నో రకాల వంటలు చేస్తాం. వీటన్నింటికోసమే చాలా మంది ఇంట్లోనే నిమ్మచెట్లని పెంచుతారు. దీంతో అవసరం ఉన్నప్పుడల్లా నిమ్మకాయల్ని కోసుకోవడానికి.

అయితే, నిమ్మ చెట్లని పెంచినా కొన్నిసార్లు చెట్లకి అనుకున్నంతగా కాయలు రావు. పూత సరిగా ఉంటుంది. కాయలు ఎక్కువగా రావు. అలా కాకుండా చెట్టు నిండా నిమ్మకాయలు రావాలంటే ఎలాంటి టిప్స్ ఫాలో అవ్వాలో తెలుసుకోండి.




### ఏం నాటుతున్నారు



చాలా మంది నిమ్మ చెట్లని నర్సరీ నుంచి తెచ్చుకుంటారు. లేదంటే పండిన పండ్ల నుంచి నిమ్మ గింజల్ని తీసి ఆరబెట్టి పెడుతుంటారు. ఎలా అయినా కూడా నిమ్మ చెట్లు నాటుకుంటాయి. అయితే వాటిని చక్కగా పెంచడానికి మరికొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. నిమ్మచెట్టుని పెంచుకోవాలనుకుంటే మనకి పెద్ద తొట్టి అవసరం. చిన్న వాటిలో చెట్లు అంత త్వరగా పెరగవు. కాబట్టి, మనకి పెద్ద తొట్టిని తీసుకోవాలి. కారణం, నిమ్మ చెట్ల వేర్లు, కొమ్మలు చాలా విస్తృతంగా పెరుగుతాయి. నేలలో నాటితే మంచివి. అలా కాకుండా తొట్టిలో నాటుకోవాలనుకుంటే పెద్ద పెద్ద తొట్టిలు అవసరం. ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోండి.

### నేలలో నాటితే



మనం నిమ్మ చెట్లని నేలలో నాటితే మనం వాటి చుట్టూ కాస్తా ప్లేస్ వదిలేయాలి. దీనికి కారణం వేర్లు చాలా ఎక్కువగా విస్తరిస్తాయి. కాబట్టి, చుట్టూ కాస్తా దూరం వరకూ చెట్లని నాటొద్దు. వేర్లు చక్కగా విస్తరిస్తాయి. చెట్టు సరిగా పెరుగుతుంది.

### పెద్ద తొట్టి



నిమ్మచెట్టుని పెంచుకోవాలనుకుంటే మనకి పెద్ద తొట్టి అవసరం. చిన్న వాటిలో చెట్లు అంత త్వరగా పెరగవు. కాబట్టి, మనకి పెద్ద తొట్టిని తీసుకోవాలి. కారణం, నిమ్మ చెట్ల వేర్లు, కొమ్మలు చాలా విస్తృతంగా పెరుగుతాయి. నేలలో నాటితే మంచివి. అలా కాకుండా తొట్టిలో నాటుకోవాలనుకుంటే పెద్ద పెద్ద తొట్టిలు అవసరం. ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోండి.

### సహజ ఎరువులు



ఈ చెట్లు చక్కగా పెరగడానికి సహజ ఎరువులు వాడాలి. అవి ఆవు పేడ, పొటాషియం ఉన్న సహజ ఎరువులని మాత్రమే వాడాలి. 60 శాతం పిట్ నాచు, 40 శాతం కంపోస్ట్‌ని కలపండి. వీటితోనే చెట్లు చక్కగా పెరుగుతాయి. ఇంట్లో మనం వంట చేసేటప్పుడు వచ్చే వ్యర్థాలన్నింటిని కూడా వేయొచ్చు.

### ఎండ తగిలేలా



అదే విధంగా, కొన్ని చెట్లకి ఎండ అవసరం లేదు. కానీ, నిమ్మ చెట్లకి ఎండ ఎంత ఎక్కువగా ఉంటే అంత బాగా పెరుగుతాయి. కాబట్టి, ఎండ చక్కగా పడేలా చూడండి. దీంతో చెట్లు బాగా పెరుగుతాయి. గాలి కూడా వీచే ప్రదేశంలోనే చెట్లని పెంచండి. అదే విధంగా, ఈ చెట్లకి మీరు ప్రతి 2, 3 రోజులకి ఓ సారి నీరు పోయండి. ఇలా పోసినప్పుడల్లా చెట్లు చక్కగా తడిచేలా చూడండి. నీటి వల్లే చెట్లు చక్కగా పెరుగుతాయని గుర్తుంచుకోండి.